# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people


## అభివృద్ధి పనుల్లో నో డిలే

- అధికారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలు
- రెండు జిల్లాల కలెక్టర్లతో కలసి శాఖల వారీగా సమగ్ర సమీక్ష

2




శుక్రవారం 31, జూలై 2026 | సంపుటి : 03 | సంచిక : 160 | పేజీలు : 05 | వెల ₹5




# మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

- సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి తుదిశ్వాస
- తీరని శోకంలో తెలంగాణ ఉద్యమ సమూహం, నర్సంపేట ప్రజానీకం
- హనుమకొండకు బయలుదేరిన భౌతికకాయం

6

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుని, తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన ప్రజానేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (57) ఇకలేరు. తీవ్ర గుండెపోటుతో కొన్నిరోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో, గురువారం అర్ధరాత్రి 12:51 గంటలకు తుదిశ్వాస విడిచారని వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆయన మృతివార్త తెలియగానే నర్సంపేట నియోజకవర్గంలోనూ, ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగానూ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

- అక్షరదర్బార్, నర్సంపేట




# సర్కార్ ధాన్యానికి 'సైలెంట్'గా రెక్కలు

6

## రెండు రైస్ మిల్లుల్లో పక్కదారి పట్టిన ప్రభుత్వ ధాన్యం

- ఒక మిల్లులో 35 వేలు, మరో మిల్లులో 30 వేలకుపైగా బస్తాల ధాన్యం మాయం
- మార్కెట్ కు తరలిన 2,650 టన్నుల ధాన్యం విలువ సుమారు రూ.7 కోట్లు
- విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బట్టబయలైన మిల్లర్ల బాగోతం
- లోతుగా విచారణ.. బాధ్యులైన మిల్లర్లపై కేసులు నమోదుకు నిర్ణయం
- - మరికొందరు రైస్ మిల్లర్లదీ ఇదే పరిస్థితి అని టాక్!

రైస్ మిల్లర్లు కొందరు ప్రభుత్వ ధాన్యాన్ని దర్జాగా పక్కదారి పట్టిస్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విధానం కింద తమకు కేటాయిస్తున్న ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి అమ్ముకుంటున్నారు. తద్వారా సమకూరుతున్న రూ.కోట్లను సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈ విషయం బయటపడకుండా కవర్ చేసుకోవడానికి తమదైన శైలిలో ప్రయత్నిస్తున్నారు. అంటే ఉదాహరణకు ప్రభుత్వం తమకు ఖరీఫ్ సీజన్ లో కేటాయించిన ధాన్యాన్ని అమ్ముకుని.. రబీ సీజన్ లో సర్కార్ తమకు ఇచ్చే ధాన్యాన్ని ఖరీఫ్ సీజన్ ధాన్యం స్థానంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ డెలివరీ చేస్తున్నారు. లేదా ఖరీఫ్, రబీ సీజన్ లో గాని సీఎంఆర్ కోసం ప్రభుత్వం తమకు కేటాయించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండానే మార్కెట్ లో విక్రయించి సీఎంఆర్ డెలివరీ చేయడం లేదు. ఇలాంటి మిల్లర్ల రైస్ మిల్లుల్లో అధికారులు తనిఖీలు జరిపిన సమయంలో గుట్టు రట్టవుతుంది. సీఎంఆర్ కోసం సర్కారు కేటాయించిన ధాన్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకున్న రైస్ మిల్లర్ల బాగోతం వెలుగులోకి వస్తుంది. తాజాగా హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఇదే జరిగింది. ఈ గ్రామంలోని రెండు రైస్ మిల్లుల్లో గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించగా సుమారు 2,650 టన్నుల ప్రభుత్వ ధాన్యం లేదని తేలినట్లు సమాచారం. మాయమైన ఈ ధాన్యం విలువ రూ.7 కోట్లకుపైగా ఉంటుందని తెలిసింది. – అక్షరదర్బార్, హనుమకొండ

:




## భారీ వర్షాల హెచ్చరిక

- జిల్లా యంత్రాంగం 'హై అలర్ట్'
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- వీసీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంజయ్ జాజు
- హనుమకొండ కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్
- టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115


2

# భారీ వర్షాల హెచ్చరిక

# జిల్లా యంత్రాంగం హై అలర్ట్

- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- వీసీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- హనుమకొండ కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్
- టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115

**అక్షరదర్బార్, హనుమకొండ:**



రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వర్ష పరిస్థితులు, ముందస్తు చర్యలపై సమీక్షించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ.. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడడమే ప్రభుత్వ ప్రాధాన్యత. వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు/ పునరావాస కేంద్రాలకు తరలించాలి. 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, పడవలు, జేసీబీలతో పాటు అత్యవసర సామగ్రిని సిద్ధంగా ఉంచాల్యా అన్నారు.

**పోలీసు శాఖ సిద్ధంగా ఉంది..డీజీపీ**

వరద ముప్పు పొంచి ఉన్న ప్రమాదకర వంతెనలు, వాగులు, కల్వర్టులు, పర్యాటక ప్రాంతాలు మరియు జలపాతాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. ప్రజలు ఎవరూ ప్రమాదకరంగా ప్రవహించే వరద నీటిలోకి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్, నీటిపారుదల, వైద్య, రోడ్లు భవనాల శాఖలు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు, పాత భవనాలు, పెద్ద చెట్ల కింద ఆశ్రయం పొందవద్దు. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. లోతట్టు ప్రాంత ప్రజలు అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

**అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్**

భారీ వర్షాలు, వరదల వల్ల అత్యవసర పరిస్థితి ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్‌లో 24 గంటలూ అందుబాటులో ఉండే ఉచిత టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1115 అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి, సీపీఓ సత్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు నాగరాజు, వివిధ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు

# ఆపిల్ పండ్ల డీసీఎం బోల్తా

### సాయం మరచి పండ్ల కోసం ఎగబడ్డ జనాలు

**అక్షరదర్బార్, తొర్రూరు:**



వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామం వద్ద వేగంగా వెళ్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఘటన వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం వైపు ఆపిల్ పండ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనం మాటేడు గ్రామ స్టేజి సమీపానికి రాగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగింది. వాహనం బోల్తా పడటంతో డీసీఎంలో ఉన్న వేలాది ఆపిల్ పండ్ల బాక్సులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి.

**- మానవత్వం మంటగలిపిన వైనం**

ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు, బాధితులకు సాయం చేయాల్సింది పోయి వింతగా ప్రవర్తించారు. రోడ్డుపై పడి ఉన్న ఆపిల్ పండ్ల కోసం జనాలు పోటీ పడ్డారు. దొరికినవాళ్లు దొరికినట్టుగా కవర్లు, సంచుల్లో ఆపిల్ పండ్లను నింపుకుని క్షణాల్లో అక్కడి నుంచి జారుకున్నారు. కొందరు ఏకంగా కారేజ్ లలో, చేతుల్లో ఉన్నన్ని పండ్లను ఎత్తుకెళ్లడం కనిపించింది. ప్రమాదంలో తీవ్ర భయాందోళనకు గురైన డ్రైవర్, క్లీనర్లు పండ్లను ఎత్తుకెళ్తున్న వారిని అడ్డుకోలేక చూస్తుండిపోయారు. సమాచారం అందుకున్న తొర్రూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు.

# అభివృద్ధి పనుల్లో నో డిలే

- అధికారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలు
- రెండు జిల్లాల కలెక్టర్లతో కలసి శాఖల వారీగా సమగ్ర సమీక్ష

**అక్షరదర్బార్, హనుమకొండ:**





పరకాల నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హన్మకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్యశారదలతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ, పరకాల మున్సిపాలిటీ, నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్యా, విద్యుత్, మహిళా శిశు సంక్షేమ, రెవెన్యూ, మత్స్య, పశుసంవర్ధక, భూగర్భ జలాలు, హౌసింగ్, ఎస్సీ కార్పొరేషన్‌తో పాటు ఇతర శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా వివరంగా అడిగి తెలుసుకున్నారు.

**ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సాహం**

ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు మొక్కజొన్న పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని పరకాల నియోజకవర్గం రోడ్ల నిర్మాణ పనులను ఆర్అండ్‌బీ అధికారులు త్వరితగతిన పూర్తిచేయాలి. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల అవసరాలపై జీడబ్ల్యూఎంసీ, డీపీఓ, డీడబ్ల్యూఓ అధికారులు నివేదిక అందించాలి. వీఓ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను వెంటనే గుర్తించి, పనులను వేగవంతం చేయాలి. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి. ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నల్లా నీరు అందేలా చర్యలు తీసుకోవాలి. నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ, శుభ్రపరిచే తేదీల రికార్డులను పక్కాగా నిర్వహించాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 100 శాతం పూర్తయ్యేలా గృహ నిర్మాణ శాఖ చర్యలు తీసుకోవాలి. మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని అన్నారు.

**సమన్వయంతో పనిచేస్తాం**

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్యశారద తెలిపారు. శాఖల మధ్య సరైన సమన్వయంతో పనిచేస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి పౌరుడికి అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రెండు జిల్లాల అదనపు కలెక్టర్లు ఎన్ రవి, సంధ్యారాణి, వైవీ గణేష్, శేషాద్రి, డీఆర్‌ఓలు శ్రీనివాస్, విజయలక్ష్మిలతో పాటు ఆర్డీఓలు, తహసిల్దార్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వర్షం వస్తే బస్సులు బంద్

- 20 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని ప్రధాన రహదారులు
- వెంకటేశ్వర్లపల్లి ప్రజల ఆందోళన
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవ చూపాలని విజ్ఞప్తి



అక్షరదర్బార్ , నడికూడ : నడికూడ మండల పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రధానరహదారులుఅధ్వానంగా మారడంతోవర్షాకాలంలోబస్సు సౌకర్యం నిలిచిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నార్లపూర్ నుంచి వెంకటేశ్వర్లపల్లి వరకు 1.5 కిమీ, వెంకటేశ్వర్లపల్లినుంచిమర్రిపల్లిగూడెం వరకు 5 కిమీ మేర ఉన్న బీటీ రోడ్లను వేసి 20 ఏళ్లు దాటినా ఇప్పటివరకు మరమ్మతులు చేయలేదన్నారు. హనుమకొండ నుండి మొగుళ్లపల్లి వరకు ప్రతిరోజూ ఆరు ట్రిప్పుల బస్సులు తిరుగుతూ దాదాపు 10 గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. వర్షాలకు రోడ్లు మరింత పాడైతేబస్సులునిలిచిపోయివిద్యార్థులు, రైతులుతీవ్రంగాఇబ్బందిపడతారన్నారు. వెంటనే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పందించిరహదారులకుమరమ్మతులు చెప్పించాలని కోరారు.

# భూ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

- గోరుకొత్తపల్లి మండలంలోని గ్రామాల్లో సర్వే గ్రామసభలు
- పారదర్శకంగా సరిహద్దుల నిర్ధారణ, పాస్‌బుక్‌ల అందజేత
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : ప్రభుత్వం చేపడుతున్న భూ సర్వేకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. గురువారం గోరుకొత్తపల్లిమండలంలోనిచెన్నాపూర్,కోనరావుపేట, జంషెట్బేగపేట గ్రామాల్లో నిర్వహించిన భూ సర్వే గ్రామసభలకుఆయనముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ముందస్తుగా నోటీసులు ఇచ్చి అత్యంత పారదర్శకంగా సర్వే జరుపుతామన్నారు. భూముల సరిహద్దుల నిర్ధారణతో పాటు పొరపాట్లను సరిదిద్ది అసలుయజమానులపేర్లనురికార్డుల్లోకితెస్తామన్నారు. అర్హులకు పాస్‌బుక్‌లు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా పథకాలు సులభంగా అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఏడీ సర్వే అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు చైతన్యం

- డీసీపీయూ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజకుమారయ్య
- ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు
- పిల్లల హక్కుల పరిరక్షణ, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన



అక్షరదర్బార్, మొగుళ్లపల్లి : మానవ అక్రమ రవాణా నిర్మూలనతో పాటు బాలల హక్కుల పరిరక్షణపైవిద్యార్థుల్లోచైతన్యంపెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు మొగుళ్లపల్లి ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోడీసీపీయూ పీఓఐసీ రాజకుమారయ్య మాట్లాడుతూ...పిల్లలకురాజ్యాంగంకల్పించినవిద్య, రక్షణ, అభివృద్ధి హక్కుల గురించి వివరించారు. బాలకార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తూ ఇబ్బందులుఎదురైతేభయపడకుండాఅధికారులను సంప్రదించాలన్నారు. సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్గాయత్రిమాట్లాడుతూ మహిళల పట్ల గౌరవభావంతో మెలగాలని, సోషల్ మీడియా, సైబర్వేధింపులపట్లఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ తిరుపతి మాట్లాడుతూ ఆపదలో ఉన్నపిల్లల కోసం 1098 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1098, 181,112,100,1930నంబర్లకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆరుణదేవి, ఏఎస్ఐ గోపాల్, కానిస్టేబుల్ అరుణ్‌కుమార్, డీహెచ్ఈడబ్ల్యూ మమత, డీసీపీయూ సోషల్ వర్కర్ పి.లింగారావు, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

- చిట్యాలలో మృతుల ఇళ్లకు వెళ్లి నివాళులు
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన గండ్ర

అక్షరదర్బార్ , చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీనియర్ నాయకుడు చిలుముల రమణాచారి తండ్రి కీ.శే. చిలుముల శేఖరయ్య, ఆకుల మల్లయ్య నివాసాలకు వెళ్లి మృతుల పార్థివదేహాలకు/చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కేజీబీవీ, మైనారిటీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లిలోని గురుకులాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే
- విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న నేత

**అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి :**

జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లను గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం, వసతి, భోజనం, ఇతర సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనారిటీ పాఠశాలలో పరిశుభ్రత లేదని, లైటింగ్, కలరింగ్, బిల్డింగ్ క్రాక్స్ వంటి అత్యవసర మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కేజీబీవీలో బాలికలకు సరైన బాత్రూమ్‌లు, క్లాస్ రూమ్‌లలో ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, చదువుకోవడానికి రీడింగ్ హాల్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, వర్షాకాలం దృష్ట్యా దోమల మందు స్ప్రే చేసి బ్లీచింగ్ చల్లి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు.





## బొగ్గు బ్లాకులను అమ్ముకుంటున్నది బీజేపీ ప్రభుత్వమే

- రేవంత్ రెడ్డి కాదు.. అసలైన శిఖండి బీజేపీ పార్టీనే
- సింగరేణి కార్మికుల పెన్షన్, 12వ వేజ్ బోర్డుపై బీఎంఎస్ సమాధానం చెప్పాలి
- ఐఎన్‌టీయూసీ నేత పసునూటి రాజేందర్

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, బొగ్గు బ్లాకులను అమ్మకానికి పెడుతోందని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ నాయకుడు పసునూటి రాజేందర్ ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డిని శిఖండి అని విమర్శిస్తున్న బీఎంఎస్ నాయకులకు అవగాహన లేదని, అసలైన శిఖండి కేంద్రంలోని బీజేపీయేనని దుయ్యబట్టారు. కార్మికులపై ప్రేముంటే 12వ వేజ్ బోర్డు కమిటీ ఎందుకు వేయించలేదని, పెన్షన్ ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. మణుగూరు పీకే ఓసీ డిప్ ప్రాజెక్టుతో పాటు కోల్ బ్లాక్‌లను టెండర్లు లేకుండా సింగరేణికి కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతోందన్నారు. ఆన్‌లైన్ టెండర్ల ద్వారా బడా కంపెనీలకు బొగ్గు బ్లాకులను అమ్మే బీజేపీ వైఖరిని బీఎంఎస్ నాయకులు దమ్ముంటే వ్యతిరేకించాలని సవాల్ విసిరారు.

## భారీ వర్షాల సూచన.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్
- అత్యవసర పరిస్థితుల్లో 9030632608 సంప్రదించాలి



అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు రోజులు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, వాగులు, వంకలు, చెరువులు, కల్వర్టుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్‌లో 9030632608 నంబర్‌తో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని, రహదారులపై నీరు ప్రవహిస్తుంటే బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి
- సర్పంచ్ కోలుగూరి సుజాత
- రేకంపల్లిలో ఇంటింటికీ మొక్కల పంపిణీ



అక్షరదర్బార్, దుగ్గొండి : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములై విజయవంతం చేయాలని రేకంపల్లి గ్రామ సర్పంచ్ కోలుగూరి సుజాత కోరారు. గురువారం రేకంపల్లిలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలోని అన్ని ఇళ్లకు మొక్కలు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ పొన్నం వంశీ, వార్డు మెంబర్ మట్టేవాడ రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ స్వర్ణ, సిబ్బంది పాల్గొన్నారు

# చెట్లతోనే జీవకోటి మనుగడ సాధ్యం


- చిట్యాల తహసీల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ
- చిట్యాల ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట మొక్కలు నాటిన సర్పంచ్, అధికారులు
- వనమహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపు



అక్షరదర్బార్, చిట్యాల : చెట్లతోనే సమస్త జీవకోటి జీవనం సజావుగా సాగుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని చిట్యాల తహసీల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ అన్నారు. వనమహోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా గురువారం చిట్యాల ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన అధికారులు మొక్కలు నాటి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఏపిఓ అలీం, టీఏ సుధాకర్, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేశ్ గౌడ్, వార్డు సభ్యులు తౌటం నవీన్, మైదం శ్రావ్య శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొట్లపల్లిలో చిన్నజీయర్ స్వామి జన్మదిన కలశం పంపిణీ

- వికాస తరంగిణి అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణ
- శ్రీరామచంద్రమూర్తికి 1008 కలశాలతో అభిషేక మహోత్సవం
- మొగుళ్లపల్లి మండలంలోని ఆలయాలకు కలశాల వితరణ



అక్షరదర్బార్, మొగుళ్లపల్లి : శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ, వరంగల్ జిల్లాల వికాస తరంగిణి అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమూర్తికి 1008 కలశాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. మొగుళ్లపల్లి మండల ఇన్‌ఛార్జ్ పెండం రాజేందర్ ఆధ్వర్యంలో మండలంలోని ఆలయాలకు కలశాల పంపిణీ చేపట్టారు. భజన బృందాలు, మహిళల కోలాటాలు, శోభాయాత్రతో భక్తాంజనేయ స్వామి ఆలయానికి కలశాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయ చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి నేతృత్వంలో బ్రాహ్మణ వేదపండితులు అష్టోత్తరాలతో 'శ్రీరామ హృదయం' కలశానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు రంగాచారి, గూడూరు రఘుపతి రెడ్డి, డ్యాగ రమేష్, ఆళ్ల లక్ష్మారెడ్డి, సామల అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నడికూడ మండల సర్వసభ్య సమావేశం

- సర్పంచులు, అధికారులు సమయపాలన పాటించి హాజరుకావాలి
- ఎంపీడీవో ఆర్. రామకృష్ణ
- మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఎంపీపీ హాల్‌లో నిర్వహణ

అక్షరదర్బార్, నడికూడ : నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్. రామకృష్ణ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి, వివిధ సమస్యలపై క్షుణ్ణంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమయపాలన పాటించి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బేకరీలు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : జిల్లా కేంద్రంలో గురువారం బేకరీలు, రెస్టారెంట్లు, పలు షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి వరుణ్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ విచారణ జరిపి, లైసెన్స్ లేకుండా బేకరీ నడుపుతున్నందుకు రూ. 10,000 జరిమానా విధించారు. అలాగే రిలయన్స్ వంటి ప్రముఖ దుకాణాలు, రెస్టారెంట్లలో నాణ్యత లేని వేరుశెనగలు, శనగపప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ విక్రయిస్తున్నందుకు రూ. 75,000 ఫైన్ విధించారు. ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ పొందాలని, ప్రజలకు కల్తీ లేని ఆహారాన్ని అందించాలని స్పష్టం చేశారు





# ఆనందోత్సాహాలకు ప్రతీక తీజ్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- గిరిజన సోదరీమణులతో కలిసి నృత్యం

అక్షరదర్బార్, రేగొండ: రేగొండ మండలం రామన్నగూడెం తండా గ్రామంలో గురువారం తీజ్ పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సంబరాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తండావాసులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... లంబాడా సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ రాష్ట్ర సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని కొనియాడారు. గిరిజన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, నిష్ఠతో జరుపుకునే తీజ్ పండుగ ఆనందోత్సాహాలకు, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.

**- ఆకట్టుకున్న ఎమ్మెల్యే నృత్యం**

వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ గ్రామ ప్రజలతో మమేకమై పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. లంబాడా సోదరమణులతో కలిసి సాంప్రదాయ నృత్యం చేసి తండావాసుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం తండా గ్రామ పెద్దలు, మహిళలు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లంబాడా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తీజ్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- సూర్య నాయక్ తండా, గంగిరేణి గూడెంలో తీజ్ ఉత్సవాలు
- గిరిజన యువతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

అక్షరదర్బార్, శాయంపేట : గిరిజన సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండా, గంగిరేణి గూడెం గ్రామాలలో ఘనంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొని గిరిజన యువతులకు, ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, గంగిరేణి గూడెం సర్పంచ్ కుమారస్వామి, నాయకులు వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, సుమన్, రఘు, కృష్ణమూర్తి, శానం కుమారస్వామి పాల్గొన్నారు.



# గ్రామీణ స్థాయి నుంచి పోస్ట్ మాస్టర్ స్థాయికి..



- బొంగు మొగిలి స్ఫూర్తిదాయక ప్రస్థానం
- బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నుంచి పరకాల హెడ్ పోస్ట్ మాస్టర్‌గా ఎదిగిన ప్రయాణం
- కష్టపడే తత్వమే ఉన్నత స్థానానికి చేర్చిందని నిరూపించిన మొగిలి

**కృషి, పట్టుదల, నిజాయితీ ఉంటే జీవితంలో ఏ స్థాయికైనా ఎదగొచ్చని నిరూపించారు పరకాల హెడ్ పోస్ట్ మాస్టర్ బొంగు మొగిలి. ఒక సాధారణ గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ డాక్ సేవక్ (బ్రాంచ్ పోస్ట్ మాస్టర్)గా ప్రారంభమైన ఆయన ఉద్యోగ ప్రస్థానం, శాఖాపరమైన పరీక్షలు రాస్తూ, పదోన్నతులు పొందుతూ నేడు పరకాల ప్రధాన తపాలా కార్యాలయానికే పోస్ట్ మాస్టర్‌గా బాధ్యతలు నిర్వహించే స్థాయికి చేరడం విశేషం.**

**- అక్షరదర్బార్, పరకాల**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బొంగు పాపయ్య, మల్లమ్మ దంపతులకు 1966 జులై 10న మొగిలి జన్మించారు. ఆయనకు ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. చిన్నతనంలోనే చదువుపై ఆసక్తి ఉన్న మొగిలి, 1 నుండి 5వ తరగతి వరకు పరకాల మండలం లక్ష్మీపూర్‌లోని తన అమ్మమ్మ గారి ఇంట్లో ఉండి పూర్తి చేశారు. అనంతరం 6, 7 తరగతులను కొత్తపల్లి గోరి యుపిఎస్ పాఠశాలలో, 8 నుండి 10వ తరగతి (హైస్కూల్) విద్యను పరకాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు.

**- అంచెలంచెలుగా ఉద్యోగ ప్రస్థానం**


విద్యపూర్తయినతర్వాతతపాలాశాఖలోచేరినఆయన, దశాబ్దాల కాలంలో అంకితభావంతో పనిచేస్తూ అధికారుల, ప్రజల మన్ననలు పొందారు. 1985 ఆగస్టు 17న తన స్వగ్రామమైన సుల్తాన్‌పూర్‌లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. డిపార్ట్‌మెంటల్ పరీక్ష రాసి ఉత్తీర్ణులై 1994 నవంబర్ 5న పోస్ట్‌మ్యాన్‌గా ప్రమోషన్ సాధించారు. హనుమకొండ హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో విధులు నిర్వహించారు. తన ప్రతిభతో మళ్లీ డిపార్ట్‌మెంటల్ పరీక్ష ద్వారా 2002 జనవరి 6న 'పోస్టల్ అసిస్టెంట్' గా పదోన్నతి పొందారు. 2021 మే 6న లోయర్ సెలక్షన్ గ్రేడ్ ప్రమోషన్ పై హనుమకొండ హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన సుదీర్ఘ అనుభవంతో 2024 జులై 2 నుండి పరకాల హెడ్ పోస్ట్ మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించి, ప్రజలకు మెరుగైన తపాలా సేవలు అందిస్తున్నారు. శుక్రవారం ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు.

### కుటుంబ నేపథ్యం

**మొగిలి సతీమణి బొంగు జ్యోతి. వీరికి ముగ్గురు పిల్లలు. కుమార్తెలు శిరీష, అనుష కాగా, కుమారుడు మాధవ్. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తన నిరంతర శ్రమే తనను ఈ స్థాయిలో నిలబెట్టాయని ఆయన పేర్కొంటారు. సాధారణ స్థాయి నుంచి కష్టపడి పైకొచ్చిన బొంగు మొగిలి ప్రయాణం నేటి యువతకు, ఉద్యోగులకు ఎంతో స్ఫూర్తిదాయకం.**

# గురుకులంలో కలకలం

- ఇద్దరు డిగ్రీ విద్యార్థినుల అదృశ్యం
- ప్రిన్సిపాల్ ఫిర్యాదుతో కేసు నమోదు.. పోలీసుల గాలింపు



అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర కలకలం రేగింది. స్థానిక తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు అనుమానాస్పద స్థితిలో అదృశ్యమయ్యారు. అసలేం జరిగిందంటే.. గురుకుల కళాశాల హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న ఈ ఇద్దరు విద్యార్థినులు ఉన్నట్టుండి కనిపించకుండా పోవడంతో కళాశాల యాజమాన్యం ఒక్కసారిగా దిగ్భ్రాంతికిగురైంది. క్యాంపస్‌ఆవరణలోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్ బిందుమాధవి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

## రంగంలోకి పోలీసులు

ప్రిన్సిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహబూబాబాద్ టౌన్ సీఐ రఘుపతి రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థినులు హాస్టల్ నుంచి ఎప్పుడు, ఎలా బయటకు వెళ్లారనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కళాశాల ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అలాగే వారు వినియోగించిన మొబైల్ ఫోన్ కాల్ డేటా ఆధారంగా క్లూస్ సేకరిస్తున్నారు. విషయం తెలియడంతో ఆ విద్యార్థినుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనతో గురుకుల కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థినుల అదృశ్యంపై పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్ధృతంగా ప్రవహిస్తున్న మోరంచవాగు పరిశీలన

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భారీ వర్షా లతో ఉప్పొంగుతున్న మోరంచవాగు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు పర్యవేక్షించాలని సూచన

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి, గణపురం మండలం చెల్పూర్ గ్రామాల మధ్యనున్న మోరంచవాగు భారీ వర్షాల కారణంగా ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వాగు వద్దకు వెళ్లి ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవాహం ఎక్కువగా ఉన్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, చెరువులు, లోతట్టు ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు.





# సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత

- **మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**
- **సూర్య నాయక్ తండాలో గిరిజనులతో కలిసి తీజ్ వేడుకలు**
- **గిరిజనుల ఐక్యతకు తీజ్ పండుగ ప్రతీక అని వెల్లడి**

అక్షరదర్బార్,శాయంపేట:శాయంపేటమండలంసూర్యనాయక్ తండా గ్రామంలో గిరిజనులు తమ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో ఆప్యాయంగా మమేకమై వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనుల సంప్రదాయాలను, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తీజ్ వంటి పండుగలు గిరిజనుల ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# సర్కార్ ధాన్యానికి సైలెంట్‌గా రెక్కలు

- **రెండు రైస్ మిల్లుల్లో పక్కదారి పట్టిన ప్రభుత్వ ధాన్యం**
- **ఒక మిల్లులో 35 వేలు, మరో మిల్లులో 30 వేలకుపైగా బస్తాల ధాన్యం మాయం**
- **మార్కెట్ కు తరలిన 2,650 టన్నుల ధాన్యం విలువ సుమారు రూ.7 కోట్లు**
- **విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బట్టబయలైన మిల్లర్ల బాగోతం**
- **లోతుగా విచారణ.. బాధ్యులైన మిల్లర్లపై కేసులు నమోదుకు నిర్ణయం**
- **మరికొందరు రైస్ మిల్లర్లదీ ఇదే పరిస్థితి అని టాక్!**

అక్షరదర్బార్, హనుమకొండ : రైస్ మిల్లర్లు కొందరు ప్రభుత్వ ధాన్యాన్ని దర్జాగా పక్కదారి పట్టిస్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విధానం కింద తమకు కేటాయిస్తున్న ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి అమ్ముకుంటున్నారు.తద్వారాసమకూరుతున్నరూ.కోట్లను సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈ విషయం బయటపడకుండా కవర్ చేసుకోవడానికి తమదైన శైలిలో ప్రయత్నిస్తున్నారు. అంటే ఉదాహరణకు ప్రభుత్వం తమకు ఖరీఫ్ సీజన్ లో కేటాయించిన ధాన్యాన్ని అమ్ముకుని.. రబీ సీజన్ లో సర్కార్ తమకు ఇచ్చే ధాన్యాన్ని ఖరీఫ్ సీజన్ ధాన్యం స్థానంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ డెలివరీ చేస్తున్నారు. లేదా ఖరీఫ్, రబీ సీజన్ లో గాని సీఎంఆర్ కోసం ప్రభుత్వం తమకు కేటాయించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండానే మార్కెట్ లో విక్రయించి సీఎంఆర్ డెలివరీ చేయడం లేదు. ఇలాంటి మిల్లర్ల రైస్ మిల్లుల్లో అధికారులు తనిఖీలు జరిపిన సమయంలో గుట్టు రట్టవుతుంది. సీఎంఆర్ కోసం సర్కారు కేటాయించిన ధాన్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకున్న రైస్ మిల్లర్ల బాగోతం వెలుగులోకి వస్తుంది. తాజాగా హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఇదే జరిగింది. ఈ గ్రామంలోని రెండు రైస్ మిల్లుల్లో గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించగా సుమారు 2,650 టన్నుల ప్రభుత్వ ధాన్యం లేదని తేలినట్లు సమాచారం. మాయమైన ఈ ధాన్యం విలువ రూ.7 కోట్లకుపైగా ఉంటుందని తెలిసింది.

**- జరిగిందేమిటంటే..**

ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రభుత్వం మద్దతు ధరతో రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని సీఎంఆర్ విధానంపై రైస్ మిల్లర్లకు



కేటాయిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గట్లకానిపర్తి గ్రామంలోని వినాయక, లక్ష్మీనరసింహ రైస్ మిల్లులకు గత సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లలో వేర్వేరుగా ధాన్యాన్ని కేటాయించింది. అయితే ఈ రెండు మిల్లుల యజమానులు కూడా గత వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి సీఎంఆర్ ను ప్రభుత్వానికి డెలివరీ చేయాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి గట్లకానిపర్తి గ్రామంలోని వినాయక, లక్ష్మీనరసింహ రైస్ మిల్లుల్లో తనిఖీలు జరిపారు. ఈ మిల్లుల్లో ధాన్యం నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఉండాల్సిన ధాన్యం నిలువల్లో రూ.కోట్ల విలువచేసే ధాన్యం లేకపోవడం గుర్తించి అధికారులు ఆశ్చర్యపోయారు. ఒక మిల్లులో సుమారు 35 వేలకు పైగా బస్తాలు (ఒక్కో బస్తా 40 కిలోలు), మరో మిల్లులో సుమారు 30 వేలకు పైగా బస్తాల ధాన్యం లేదని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీల్లో బయటపడినట్లు సమాచారం. 35 వేల బస్తాల ధాన్యం తక్కువగా ఉన్న మిల్లులో సుమారు 1,400 టన్నులు, 30 వేల బస్తాలు తక్కువగా ఉన్న మిల్లులో సుమారు 1,250 టన్నుల ధాన్యం మాయమైందనే నిర్ధారణకు అధికారులు వచ్చినట్లు తెలిసింది.

**విలువ సుమారు రూ.7 కోట్లు**

గట్లకానిపర్తి గ్రామంలోని రెండు రైస్ మిల్లుల్లో మాయమైన సుమారు 2,650 ప్రభుత్వ ధాన్యం విలువ రూ.కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. ఈ రైస్ మిల్లుల యజమానులు ప్రభుత్వం గత వానాకాలం సీజన్ లో తమకు కేటాయించిన ధాన్యాన్ని అమ్ముకుని, తర్వాత సర్కారు ఇటీవల రబీ సీజన్ లో కేటాయించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఖరీఫ్ సీజన్ లో అమ్ముకున్న ధాన్యం స్థానంలో సీఎంఆర్ డెలివరీ చేశారా?, లేక గత రబీ సీజన్ లో కేటాయించిన ధాన్యాన్నే విక్రయించారా? అనేది తేల్చేందుకు అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా రూ.7 కోట్ల విలువ చేసే సీఎంఆర్ ధాన్యాన్ని అమ్ముకున్న గట్లకానిపర్తి గ్రామంలోని ఈ రెండు రైస్ మిల్లుల యజమానులపై కేసులను నమోదు చేసే పనిలో అధికారులు ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని మరికొంతమంది రైస్ మిల్లర్లు కూడా ఇలాగే ప్రభుత్వ ధాన్యాన్ని అమ్ముకున్నారనే ఆరోపణలు వినవస్తున్న దృష్ట్యా తనిఖీలు నిర్వహిస్తే వాస్తవం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

- **సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి తుదిశ్వాస**
- **తీరని శోకంలో తెలంగాణ ఉద్యమ సమూహం, నర్సంపేట ప్రజానీకం**
- **హనుమకొండకు బయలుదేరిన భౌతికకాయం**



అక్షరదర్బార్,నర్సంపేట:ఉమ్మడివరంగల్ జిల్లారాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుని, తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన ప్రజానేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (57) ఇకలేరు. తీవ్ర గుండెపోటుతో కొన్నిరోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో, గురువారం అర్ధరాత్రి 12:51 గంటలకు తుదిశ్వాస విడిచారని వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆయన మృతివార్త తెలియగానే నర్సంపేట నియోజకవర్గంలోనూ, ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగానూ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

**అందరి ఆశలు నిరాశగా మారిన వేళ...**

సుదర్శన్ రెడ్డి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఆయన కోలుకోవాలని పక్షపాతాలకు అతీతంగా అందరూ ప్రార్థించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులతోపాటు రాష్ట్రమంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర నేతలు ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూవచ్చారు. వైద్యులు శాయశక్తులా పోరాడినప్పటికీ, అంతిమంగా ఆయన ప్రాణాలు కాపాడలేకపోయారు. ప్రస్తుతం ఆయన భౌతికకాయాన్ని అంబులెన్స్‌లో హనుమకొండకు తరలిస్తున్నారు.

**నిరంతరం ప్రజాక్షేత్రమే ఆశ్రయం**

పెద్ది ప్రస్థానం "రాజకీయ పదవి అనేది ఒక బాధ్యత మాత్రమే... ప్రజలతో అనుబంధమే అసలైన బలం" అని నమ్మిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. వరంగల్ జిల్లా నల్లబెల్లికి చెందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇంటర్మీడియట్ రోజుల్లోనే ఎన్ఎస్యూఐ ద్వారా విద్యార్థి నాయకుడిగా ప్రయాణం ప్రారంభించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, గ్రామ, మండల, బ్లాక్ స్థాయిల్లో వివిధ బాధ్యతలు నిర్వహించి ప్రజా సమస్యలపై పట్టు సాధించారు.

**- టీఆర్ఎస్ ఆవిర్భావంతో ఉద్యమ బాట**

2001లో టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) స్థాపించిన సమయాల్లోనే పార్టీలో చేరారు. నల్లబెల్లి జెడ్పీటీసీగా గెలిచి, భూగర్భ జలాల పెంపు, మహిళా సంఘాల బలోపేతానికి విశేష కృషి చేశారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ప్రజాసమస్యలపై తన గళం వినిపించారు.

**- ఉద్యమంలో పెద్ద దిక్కు**

2004 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, ఆపై సుదీర్ఘ కాలం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలోనూ, జిల్లాలో జరిగిన సభలు, ఉప ఎన్నికలు, చరిత్రాత్మక 'మహా గర్జన' సభ నిర్వహణలోనూ పెద్ది పాత్ర అజరామరం. 2006 నుండి 2014 వరకు పొలిట్ బ్యూరో సభ్యుడిగా పార్టీని కష్టకాలంలో నిలబెట్టారు.

**- ఓటమిలో కుంగక... గెలుపులో పొంగక**

2014 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ ఆయన అధైర్యపడలేదు. కేసీఆర్ ఇచ్చిన ఆత్మస్థైర్యంతో నిరంతరం నర్సంపేట నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగమయ్యారు. ఈ నిరంతర కృషే 2018 ఎన్నికల్లో ఆయనను ఘనవిజయంతో ఎమ్మెల్యేగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా, తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివి. ప్రజాదర్బార్లు, గ్రామీణ రహదారుల నిర్మాణం, వ్యవసాయం, తాగునీటి రంగాల్లో నర్సంపేట స్వరూపాన్ని మార్చేందుకు శ్రమించారు. 2023 ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజాస్వామ్య తీర్పును శిరసావహిస్తూ చివరి శ్వాస వరకు ప్రజల మనిషిగానే జీవించారు. ఓ సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, ఉద్యమ నేతగా ఎదిగి, నర్సంపేట ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ రాజకీయ రంగానికి, వరంగల్ జిల్లాకు తీరని లోటు.